క్లుప్తంగా

అప్పన్న అన్నప్రసాద పథకానికి లక్ష విరాళం



ఈవో శ్రీనివాసమూర్తికి చెక్కు అందజేస్తున్న దాత సత్యనారాయణ

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన శాశ్వత అన్నప్రసాద పథకానికి పెందుర్తిలోని అంబికా స్వీట్స్ అండ్ బేకరీ అధినేత ఎన్. సత్యనారాయణ రూ. లక్ష 116 విరాళాన్ని అందజేశారు. కొండదిగువ పరిపాలనా కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన స్వాతంత్య్ర దిన వేడుకల్లో వేదికపై దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తికి సంబంధిత విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం నిత్యాన్నదాన పథకం ఏఈవో పాలూరి నరసింగరావు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు కలెక్టర్ సత్కారం



గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ని సత్కరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

సింహాచలం : స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డ్స్ ఎట్ హోం కలెక్టర్ కార్యక్రమంలో సింహాచలంలోని మహాత్మా జ్యోతీబాపూలే ఏపీ బీసీ బాలుర సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి సత్యారావును, 2023–24లో టెన్త్‌లో ఉత్తమ ప్రగతి సాధించిన ఎనిమిది మంది విద్యార్థులను కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఘనంగా సత్కరించి జ్ఞాపికలలు అందజేశారు. అలాగే అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజుని, టెన్త్‌లో 581 మార్కులతో పాఠశాల టాపర్‌గా నిలిచిన ఇమంది శ్రావణిని ఘనంగా సత్కరించారు.



అడవివరం జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం పైడి రాజు, టాపర్ శ్రావణిని సత్కరిస్తున్న కలెక్టర్


విద్యార్థులకు నగదు అవార్డులు



విద్యార్థినికి నగదు అవార్డు అందజేస్తున్న కెనరా బ్యాంకు మేనేజర్ రమేష్

పరవాడ : స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కెనరా విద్యా జ్యోతి పథకం కింద తానాం ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు పరవాడ కెనరా బ్యాంకు ద్వారా నగదు అవార్డులు అందజేసినట్లు బ్రాంచి మేనేజర్ రమేష్ చెప్పారు. 5, 6, 7 తరగతులకు చెందిన ఒక్కొక్కరికి రూ.3 వేలు, 8, 9, 10 తరగతులకు చెందిన ఒక్కొక్క విద్యార్థికి రూ.5 వేలు చొప్పున నగదు అవార్డులలు అందజేశామని తెలిపారు.

మాసపత్రిక ఆవిష్కరణ



మాసపత్రికను ఆవిష్కరిస్తున్న శంకర్ ఫౌండేషన్ ట్రస్టీ కృష్ణకుమార్ తదితరులు

సింహాచలం : జీవీఎంసీ 93వ వార్డు పరిధి నాయుడుతోటలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆస్పత్రిలో ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శంకర్ ఫౌండేషన్ నూతనంగా రూపొందించిన విజనరీ ఇన్‌సైట్స్ మాసపత్రికను ఆవిష్కరించారు. వేడుకల్లో ఆస్పత్రి పారామెడికల్ విద్యార్థుల పరేడ్ ఆకట్టుకుంది. జీఎం కె.రాధాకృష్ణన్, ప్రొఫెసర్ కె.కృష్ణప్రసాద్, డీజీఎంలు కె.బంగార్రాజు, వి.రమేష్‌కుమార్, కె.వి. వేణుగోపాల్, ఏజీఎం ఎస్‌కేఎల్ రావు, వినోద్‌కుమార్, డాక్టర్ రవీంద్ర, డాక్టర్ ఎస్.జె. శిరీష తదితరులు పాల్గొన్నారు.

మది నిండా మువ్వన్నెల జెండా

- ఘనంగా 78వ స్వాతంత్య్ర దినోత్సవం
- వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

మువ్వన్నెల పతాక మురిసింది. సగర్వంగా నింగిలో రెపరెపలాడింది. 78వ స్వాతంత్య్ర దినోత్సవ వేళ పెందుర్తి త్రివర్ణ శోభితమైంది. భరతమాతకు జేజేలు పలికిన విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధులకు మనసారా నివాళులర్పించారు. వాడవాడలా జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.



ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు



రవీంద్రభారతిలో విద్యార్థుల విన్యాసాలు



ఎస్ఆర్ పురంలో విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు అందిస్తున్న మాజీ ఎమ్మెల్సీ మాధవ్

పెందుర్తి: నరవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరవ విశ్రాంత ఆర్మీ ఉద్యోగుల కార్యాలయం, పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం, పురుషోత్తపురం ప్రాంతాల్లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాలతో మనం స్వేచ్ఛావాయువులు పీల్చుతున్నామన్నారు.

- సరిపల్లిలోని అక్షర భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకుడు నెల్లూరు ప్రసాద్ (జేసీబీ) ఆర్థిక సహాయంతో గతేడాది పదో తరగతిలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వి.అనిల్‌గౌతం, టి.శ్రావణి, సి.హెచ్.సాయిలక్ష్మి, ప్రియాంకలకు వరుసగా రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10వేలు(ఇద్దరికి) అందించారు. సరిపల్లి పాఠశాలలో ప్రతిభ కనబరిచిన 8 మందిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచినవారికి రూ.10 వేలు చొప్పున, ఐదుగురికి రూ.5 వేలు చొప్పున అందించారు. మాజీ సైనికులను ఘనంగా సత్కరించారు.
- పెందుర్తి రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కోరాడ వేణుగోపాల్ జెండా ఆవిష్కరించారు. రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

–జీవీఎంసీ 95వ వార్డు గొల్లవిల్లివానిపాలెం, పాపయ్యరాజుపాలెం, లక్ష్మీపురం, పురుషోత్తపురం, పార్లుపాలెం, చీమలాపల్లి, వరలక్ష్మినగర్‌లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొని, జెండా వందనం సమర్పించారు.

- నరవలోని మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం నిర్వహించారు. గ్రామంలో మార్చ్‌పాస్ట్ చేశారు. సొసైటీ పెద్దల చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. దేశభక్తి గీతాలు ఆలపించారు.
- పెందుర్తి మండలం పినగాడి, పెదగాడి, చింతగట్ల, జుత్తాడ, గుర్రంపాలెం, గొరపల్లి, గవరపాలెం, రాంపురం, ఎస్ఆర్ పురం, సరిపల్లి పంచాయతీల్లో గ్రామ సచివాలయాల వద్ద స్వాతంత్య్ర దిన వేడుకలు జరిపారు.
- చింతగట్ల మండల పరిషత్ పాఠశాల ఆవరణలో సర్పంచ్ గనిశెట్టి వెంకటలక్ష్మి జెండా ఆవిష్కరణ చేశారు. రాష్ట్ర అయ్యారక వెల్ఫేర్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గనిశెట్టి కనకరాజు ఆర్థిక సహాయంతో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.
- సుజాతనగర్ రవీంద్రభారతి పాఠశాలలో స్టేట్ బ్యాంక్ లైఫ్ ఇన్సూరెన్స్ విభాగం సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.రాజేష్‌బాబు జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ ఆర్.స్వరూప చంద్రకళ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. జోనల్ ఇన్‌చార్జి ఎస్.వెంకటేశ్, జీఎంజీ ఆర్.వసంత, డీజీఎం కె.రమ్య, డీన్ సంతోష్ పాల్గొన్నారు.
- పెందుర్తి లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ మంతెన పద్మావతి, కరస్పాండెంట్ రాజు పాల్గొన్నారు.
- స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. కరస్పాండెంట్ థియోఫిలాస్, ప్రిన్సిపాల్ ఫ్లోరా పాల్గొన్నారు.
- భాష్యం పాఠశాలలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రామకృష్ణ జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ జి.వి. దీపిక, హెచ్ఎం టెన్సీ, సిబ్బంది పాల్గొన్నారు.
- ఎస్ఆర్ పురంలోని సమత విభిన్న ప్రతిభావంతుల జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ జెండా వందనం చేశారు. విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.



మాట్లాడుతున్న లా వర్సిటీ వీసీ ఆచార్య సూర్యప్రకాశరావు

- శాఖా గ్రంథాలయం ఆవరణలో సీఐ రామకృష్ణ జెండా వందనం సమర్పించారు. గ్రంథాలయాధికారి సూర్యకళ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.
- పెందుర్తి జేఎస్ఎన్‌యూఆర్ఎం కాలనీలో ఉత్తరాంధ్ర జిల్లాల ఎస్సీఎస్టీ మహిళ విభాగం అధికార ప్రతినిధి మీసాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శరగడం చినఅప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ నేత శరగడం చినఅప్పలనాయుడు, సబ్ ఇన్‌స్పెక్టర్ అసిరితాత జెండా ఆవిష్కరణ చేశారు. స్థానిక విద్యార్థులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

వార్డుల పరిధిలో..

సింహాచలం : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు గురువారం 93, 94 వార్డుల్లో జరిగాయి. అడవివరం కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ భవనం ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు కర్రి అప్పలస్వామి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హాజరైన విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు.

- 98వ వార్డు సింహపురికాలనీ హౌసింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పీతల విష్ణుమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అడవివరం, పాత అడవివరం, చాకిరేవుకొండ, సింహాచల్‌నగర్, పాతగోశాలలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అడవివరం జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు ఇమంది పైడిరాజు, మహాత్మా జ్యోతీబాపూలే ఏపీ బీసీ బాలుర గురుకుల సంక్షేమ పాఠశాల, కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ దాసరి సత్యారావు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.
- 93వ వార్డులోని ప్రహ్లాదపురం, అప్పన్నపాలెంలో ఉన్న ఎంపీపీ పాఠశాలల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
- 93వవార్డు పరిధి శ్రీనివాసనగర్‌లోని శ్రీకృష్ణదేవ రాయ కాపు సామాజిక భవనం దగ్గర, బాలాజీ గార్డెన్స్‌లోని వరలక్ష్మీ అపార్ట్‌మెంట్ వద్ద ఉన్న పార్కులోను, బాలాజీ గార్డెన్స్ నార్త్ పార్కులోను, సాయిమాధవనగర్ పార్కులోను, గణేష్‌కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలోను స్వాతంత్య్ర దినోత్సవవేడుకలను ఘనంగా నిర్వహించారు. 93వవార్డు కార్పొరేటర్ రాపర్తి కన్నా తదితరులు పాల్గొన్నారు.
- 98వ వార్డు పరిధి ప్రహ్లాదపురంలోని వరాహ లక్ష్మీనృసింహనగర్‌లో నివాసితులు స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మురిసిన మువ్వన్నెల పతాక..

పరవాడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పరవాడ ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కీర్తి స్పందన, ఎంఈవో దివాకర్, ఏవో రాంబాబు, ఉప సర్పంచ్ బండారు రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా కనకారావు, బొడ్డపు చిన్నారావు, హరీష్ పాల్గొన్నారు.

- ముత్యాలమ్మపాలెం గ్రామ సచివాలయంలో సర్పంచ్ చింతకాయల సుజాతా ముత్యాలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.
- రావాడ శివారు ధర్మారాయుడుపేట జెడ్పీ పాఠశాలలో సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు జెండా ఎగరవేసి, విద్యార్థులకు అల్పాహారం అందజేశారు.
- పెదముషిడివాడ జెడ్పీ పాఠశాలలో సర్పంచ్ పల్లా నాగమణి జెండా ఆవిష్కరించారు.
- వాడచీపురుపల్లి, పరవాడ, లంకెలపాలెం, తానాం, మెట్టపాలెం, దేశపాత్రునిపాలెం జిల్లా పరిషత్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆవిష్కరించారు.
- పి.బోనంగి సంస్కృతి గ్లోబల్ పాఠశాలలో జాతీయ జెండాను ప్రిన్సిపాల్ ఎస్.సీతాలక్ష్మి ఆవిష్కరించారు. • పరవాడ తహశీల్దార్ కార్యాలయంలో డీటీ శాంతి భూషణరావు జెండా వందనం గావించారు.
- పరవాడ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఎస్.బాలసూర్యారావు జెండా వందనం గావించారు.
- పరవాడ సీఐ ఎస్.బాలసూర్యారావు చేసిన విశేష సేవలకు గుర్తింపుగా రాష్ట్ర మంత్రి అనిత సీఐకు సేవా పతకాన్ని అందజేశారు.

ఎన్టీపీసీలో.. : సింహాద్రి ఎన్టీపీసీలో ప్లాంట్ హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను భావితరాలు గుర్తుంచుకోవాలన్నారు. సీఐఎస్ఎఫ్ బలగాలు ప్రదర్శించిన రిథమిక్ ప్లాటూన్ ప్రదర్శన ఆకట్టుకుంది. జేఎన్ ఫార్మాసిటీలో రాంకీ కమర్షియల్ హబ్‌లో డీజీఎం హెచ్ఆర్ గిరిధర్‌రావుభక్షి, ఏజీఎం రాఘవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అప్పన్న దేవస్థానంలో..

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో స్వాతంత్య్ర దినోత్సవం నిర్వహించారు. కొండదిగువ పరిపాలనా కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఆవిష్కరించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

విద్యార్థుల వేదపఠనం

దేవస్థానం వేద పాఠశాల విద్యార్థులు తొలిసారిగా తమ వేదాభ్యాస సామర్థ్యాన్ని తెలియజేశారు. నాలుగు వేదాలను పఠించారు. దేవస్థానం నాదడోలు విద్వాంసులు తమ ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. విద్యార్థులకు ఈవో బహుమతులు అందజేశారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు ఇరగవరపు రమణాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, డిప్యూటీ ఈవో రాధ, ఈఈ శ్రీనివాసరాజు, ఏఈవోలు ఆనంద్‌కుమార్, వి.బి.వి.రమణమూర్తి, పాలూరి నరసింగరావు, కె.కె.రాజేంద్రకుమార్, అర్చకులు, వేదపండితులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్య లావర్సిటీలో..

సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో వీసీ ఆచార్య డి.సూర్యప్రకాశరావు జెండా ఆవిష్కరించి, వందన సమర్పణ చేశారు. ఆయన మాట్లాడుతూ అన్ని విషయాల్లో ప్రతీ పౌరుడు స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించేందుకు రాజ్యాంగ సంరక్షణ లభించిందన్నారు.

సబ్బవరంలో అలరించిన వేడుకలు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి జెండాను ఆవిష్కరించారు. ముందుగా గాంధీజీ విగ్రహానికి నివాళులర్పించారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అలరించాయి వైస్ ఎంపీపీలు దాడి రూన్సీ లక్ష్మీరాణి, చొక్కాకుల గోవింద్ పాల్గొన్నారు.

- తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వెంకట్ జెండా ఆవిష్కరించారు.
- సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో సీఐ పిన్నంటి రమణ జెండా ఎగరవేశారు. పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొని, దేశభక్తి గీతాలు ఆలపించారు.
- సబ్బవరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలు ఆకట్టుకున్నాయి. పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఉప సర్పంచ్ మండల లక్ష్మణ, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.
- సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సీతాలక్ష్మి జెండా ఎగరవేశారు. ఎన్‌సీసీ విద్యార్థులు కవాతు నిర్వహించి, గౌరవ వందనం సమర్పించారు. కళాశాలలో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.



సీఐఎస్ఎఫ్ బలగాలు ప్రదర్శించిన రిథమిక్ ప్లాటూన్



చింతగట్లలో విద్యార్థులకు బ్యాగ్‌లు అందిస్తున్న గనిశెట్టి కనకరాజు



పెందుర్తిలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎస్ఐ అసిరితాత, శరగడం చిన అప్పలనాయుడు



95వ వార్డు సుజాతనగర్‌లో జెండావందనం చేస్తున్న కార్పొరేటర్ ముమ్మన దేముడు



గ్రంథాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐ రామకృష్ణ



పెందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణలో జెండా ఎగురవేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ నరసింహరాజు



సింహాద్రి ఎన్టీపీసీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రాజెక్టు హెడ్ సిన్హా



పెందుర్తి తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ వేణుగోపాల్



పెదముషిడివాడలో సర్పంచ్ పల్లా నాగమణి జెండాను ఎగురవేసిన దృశ్యం



93వ వార్డులో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కన్నా



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెంకట పద్మలక్ష్మీ శ్రీనివాసరావు



జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ సుజాతముత్యాలు



అడవివరం కోఆపరేటివ్ సొసైటీ భవనం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న అప్పలస్వామి



సబ్బవరం పోలీస్ స్టేషన్‌లో జెండాకు సెల్యూట్ చేస్తున్న సీఐ రమణ



సబ్బవరంలో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న సర్పంచ్



సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థుల మార్చ్‌పాస్ట్



సబ్బవరం మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ సూర్యకుమారి

కిక్కిరిసిన మార్కెట్లు

సింహాచలం: అడవివరంలోని మార్కెట్ శ్రావణ లక్ష్మీశోభను సంతరించుకుంది. శ్రావణమాసం, రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని పూజాసామగ్రిని కొనుగోలు చేసేందుకు వచ్చే భక్తులతో రద్దీగా మారింది. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు జరిగిన వారాంతపు సంతకు పెద్ద ఎత్తున కొనుగోలుదారులు తరలివచ్చారు. పువ్వులు, పండ్ల దుకాణాల వద్ద మహిళలు బారులు తీరారు. వరలక్ష్మీవ్రతం కావడంతో పూజా సామగ్రి ధరలకు రెక్కలు వచ్చినా, కొనుగోలుదారులు ఎక్కడా తగ్గకుండా వాటిని కొనుగోలు చేశారు.



పళ్లు కొనుగోలు చేస్తున్న మహిళలు



రద్దీగా గురువారం సంత

ఉత్తమ సేవలకు పురస్కారం



మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందుకుంటున్న స్థానాచార్యులు డాక్టర్ టి.పి.రాజగోపాల్, వంటశాల కరోడా నరసింహమూర్తి, జూనియర్ అసిస్టెంట్ జి.ఎస్. ప్రసాద్ (కుడి నుంచి ఎడమకు)

సింహాచలం : స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో స్థానాచార్యులుగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ టి.పి.రాజగోపాల్, వంటసాల కరోడాగా విధులు నిర్వర్తిస్తున్న నరసింహ మూర్తి, జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న జి.ఎస్.ప్రసాద్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చేతుల మీదగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

ప్రశంసాపత్రాల అందజేత

సింహాచలం: దేవస్థానంలో పనిచేస్తున్న పలువురు వైదికులకు, అధికారులకు, సిబ్బందికి, అవుట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ సిబ్బందికి, సేవా వలంటీర్లకు, స్వామివారి గిరిప్రదక్షిణ, చందనోత్సవంలో సేవలందించిన పలువురికి ఈవో ప్రశంసాపత్రాలను అందజేశారు. వేదికపై దేవస్థానం సంస్కృతోన్నత పాఠశాల విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు, నృత్యప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



దేవస్థానం ఈఈ శ్రీనివాసరాజుకు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి

ప్రతిభకు పురస్కారం..

సబ్బవరం: స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉత్తమ సేవలందించిన మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఏఈవో బాలరాజు, మల్లునాయుడుపాలెం వ్యవసాయ సహాయకురాలు పి. హేమలతకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు.



ఎంపీ సీఎం రమేష్, హోం మంత్రి అనిత చేతుల మీదుగా ప్రశంశాపత్రాలు అందుకుంటున్న వ్యవసాయ సహాయకురాలు హేమలత, పరవాడ సీఐ బాలసూర్యారావు, ఏఈవో బాలరాజు